క్లుప్తంగా

నేడు పిండిప్రోలులో కృష్ణాష్టమి



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలులో ఆదివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించేందుకు ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శతాధిక గ్రంథ కర్త, హిందు జ్ఞాన ధర్మప్రదాత రచయిత, త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల కృష్ణాష్టమికి సంబంధించిన పూజా కార్యక్రమం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ సబ్‌స్టేషన్ పరిధిలోని వైరారోడ్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏడీఈ నాగార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సరిత క్లినిక్, రేవతి సెంటర్, వైరారోడ్, మేకలబండ పార్క్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఖమ్మంఅర్బన్: విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏడీ ఎం.యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు లకారం ట్యాంక్ బండ్, నేషనల్ హైవే ఆఫీస్, మమత హాస్పిటల్ రోడ్ ప్రాంతాల పరిధిలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు 11కేవీ పాకబండ ఫీడర్ పరిధిలో సాయి నగర్, మధురా నగర్, గొల్లగూడెం రోడ్డులో అంతరాయం ఉంటుందని తెలిపారు. మరమ్మతులు సాఫీగా పూర్తిచేయడానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎంపీ రఘురాంరెడ్డికి సత్కారం



ఎంపీని సత్కరిస్తున్న నిర్వాహకులు

ఖమ్మంగాంధీచౌక్: తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీల్లో పాల్గొన్న కళాబృందాలకు ఆతిథ్యమిచ్చి ఐదురోజుల పాటు భోజన వసతి కల్పించిన ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి నెలనెలా వెన్నెల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపి ఖమ్మంలోని ఆయన నివాసంలో సత్కరించారు. అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు, వేముల సదానందం, పోలా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కూలీ
వినోద	వార్2,
	మహా అవతార్ నర్సింహా
సాయిరాం	కూలీ
ఆదిత్య	సు ఫ్రం సో
శ్రీనివాస	వార్ 2, అతడు

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	50	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	20	చుక్కకూర	3
బోడ కాకర	140		20
బీర	30	తోటకూర	4
దొండ	22		20
పొట్లకాయ	36	గోంగూర	4
చిక్కుడు	40		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		25
చామగడ్డ	30	పుదీన	1
బీట్‌రూట్	36		20
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

కృష్ణం వందే జగద్గురుమ్..



ఖమ్మంఅర్బన్: ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పల్లకీ సేవలు నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులను రాధాకృష్ణ వేషధారణలో అలంకరించారు. పలు కూడళ్లలో సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం ఏర్పాటుచేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- రాధాకృష్ణ వేషధారణలో అలరించిన చిన్నారులు

ఈ మేరకు యువకులు కేరింతలతో ఉట్టి కొట్టేందుకు ప్రయత్నించారు.

– సాక్షి నెట్‌వర్క్



కన్నయ్య వేషధారణలో కౌషిత్‌నాయక్



గోపిక వేషధారణలో..



గోపికల వేషధారణలో రాపర్తినగర్-2 విద్యానగర్ కాలనీకి చెందిన సాన్విక, ప్రణవి, అరణ్య, కోవిద





ఖమ్మంమయూరిసెంటర్: పునర్వి, జె.కనిష్క..



తిరుమలాయపాలెంలో..





కామేపల్లి: కౌశల్‌నాయక్, హోం నిష



కూసుమంచిలో..







ఖమ్మంగాంధీచౌక్: వివేక వర్ధన్, నెనిక క్రితి రెడ్డి, జతిన్





కృష్ణుడి వేషధారణలో చిన్నారులు



నేలకొండపల్లిలో..



ఖమ్మం సహకారనగర్: స్మార్ట్‌కిడ్జ్‌లో కృష్ణాష్టమి వేడుకలు..



టైనీటాట్స్ స్కూల్‌లో..

వైభవంగా కల్యాణం

కామేపల్లి: కామేపల్లిలోని సద్గురు మందిరంలో శనివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రుక్మిణీ సహిత రాధాకృష్ణుల ఉత్సవ మూర్తులకు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించి కల్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ, ఉష, నరసింహశర్మ, నాగభూషణరావు, నాగయ్య, శ్రీనివాస్, సైదులు, మనోజ్, బ్రహ్మం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ క్రతువు జరిపిస్తున్న అర్చకులు

నానోయూరియా వాడకంతో ప్రయోజనాలు

నేలకొండపల్లి: నానో యూరియా వాడకంతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.సతీష్ సూచించారు. మండలంలోని మంగాపురంతండాలో శనివారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నానో యూరియాతో భూ సారం కాపాడుకోవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని, పంటలకు సమయానికి అవసరమైన పోషకాలు అందించాలని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం పద్ధతులు లాభాలు గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎం.రాధ, ఏఈవో అవినాష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ సతీష్

'పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్..'



మాట్లాడుతున్న వాసుదేవరావు

నేలకొండపల్లి: కాంగ్రెస్ వర్గ పోరుతో పాలనను గాలికొదిలేసి సొంత అజెండాను అమలు చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం మాజీ ప్రధాని ఏబీవాజ్‌పేయ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాలు గడువు ముగిసి రెండేళ్లు దాటినా ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో ఉందన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కనీసం బ్లీచింగ్ కు కూడ నిధులు లేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందన్నారు. బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపునకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భువనాసి దుర్గారావు, రవికుమార్, మన్నె కృష్ణారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, బాజా రామకృష్ణ, కొండా హర్ష, పురాణం దివాకర్, శివయ్య, సూరిబాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

తిరుమలాయపాలెం: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు రూ.20వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం విజయ కుమారి మాట్లాడుతూ... పూర్వ విద్యార్థులు నగదు ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు హుస్సేన్, నిఖిల్, ప్రసాద్, మేరీ జ్యోతి, కల్పన, సునీత, భాస్కర్, సమత, కిషన్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందుకున్న లబ్ధిదారులు

కూసుమంచి: మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు శనివారం కూసుమంచిలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి 90 మంది లబ్ధిదారులకు రూ.30.29 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం అర్బన్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం అర్బన్ సీఐ భానుప్రకాశ్ అన్నారు. నగరంలోని ధంసలాపురం కాలనీలో శనివారం రాత్రి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుర్తు తెలియని వ్యక్తులు వాట్సాప్ ద్వారా పంపే లింకులు, ఏపీకే ఫైళ్లను క్లిక్ చేయొద్దని, పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని, రుణం ఇస్తామని, మీ పేరిట పార్శిల్ వచ్చిందని, మీపై కేసులు ఉన్నాయంటూ వచ్చే కాల్స్‌ను నమ్మొద్దన్నారు. ఇతరులతో బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత విషయాలు పంచుకోవద్దన్నారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.

పోస్టర్లు ఆవిష్కరణ..

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 24న ఖమ్మంలోని బీవీకే హాల్‌లో నిర్వహించే ఉరిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని సంస్థ వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, ఉరిమళ్ల సునంద అన్నారు. ఈ మేరకు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునంద మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నేలకొండపల్లి: ప్రతీ ఎన్నికలలో కాంగ్రెస్ తిరుగులేని విజయాలు సాధిస్తుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలంలోని గువ్వలగూడెంలో పలు పార్టీల నుంచి పలువురు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, వంగూరి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కడియాల నరేష్, రాములు, సురేష్, ఉపేందర్, మాధవరావు, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో ముద్రపడేలా..



ఇందిరానగర్ పాఠశాలలో..

పాఠశాలల గోడలపై రాతలు, బొమ్మలు

- పాఠాలు సులువుగా అర్థమయ్యేలా బోధన
- నగరంలోని పలు స్కూళ్లలో ఉపాధ్యాయుల వినూత్న శైలి

సండే స్పెషల్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని పలు ప్రాథమిక పాఠశాలలను చూస్తే.. విద్యార్థుల చదువు ఇట్టే అర్థమవుతోంది.. పాఠశాలలోకి అడుగుపెట్టగానే ఆహ్లాదకరమైన వాతవరణంతో పాటు ఆకట్టుకునే వాల్ రైటింగ్స్.. వివిధ నేతల చరిత్రలు.. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు.. అక్షరాలు, అంకెలు, వర్ణమాలలు. విద్యార్థులను ఇట్టే కట్టి పడేస్తున్నాయి. పాఠశాలలోని ఆవరణతో పాటు తరగతి గదులు అందంగా ఆకట్టుకున్నాయి.

అన్నీ కళ్ల ముందే...

ప్రాథమిక పాఠశాల కావటంతో విద్యార్థులకు అఆఇఈలు, 1,2,3,4, ఏ,బి,సీ,డీలు, ఎక్కాలు, చిన్న చిన్న పదాలు, చిన్న బొమ్మలు, అదే విధంగా సైన్స్ పరంగా ఏ ఏ పదార్థాలు ఎందుకు ఉపయోగం జరుగుతుంటాయి. రాష్ట్ర చరిత్ర తెలియజేయటం, రాష్ట్ర చిత్రపటం, రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర వృక్షం, రాష్ట్ర పక్షి, రాష్ట్ర జంతువు, రాష్ట్ర పువ్వు, హరిత హారం గొప్పతనం ఇలా అనేక రకాల విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

చూడగానే... గుర్తుపట్టేలా...

విద్యార్థులకు కొన్నింటిని చదవటంతో పాటు చూస్తే సులభంగా గుర్తు పట్టే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో నగరంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా బోధన అందిస్తున్నారు. విద్యార్థులకు ఉపయోగపడే పలు అంశాలు తరగతి ఉండటంతో వాటిని చూపిస్తూ పాఠాలు బోధిస్తున్నారు. దీని ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమవుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. విద్యార్థులు సైతం సులభంగా అర్థమవుతున్నాయని పాఠశాలకు ముందుగా వచ్చిన సమయంలో వాటిని చదువుకునే అవకాశం ఉంటుందని, తోటి విద్యార్థులతో చదువుపై చర్చించటం జరుగుతుందని చెబుతున్నారు.



బెస్త కాలనీ పాఠశాలలో..



బీ.కే బజార్ పాఠశాల గోడలపై రాష్ట్ర చిత్రం, చిహ్నం

విద్యార్థులకు ఉపయోగం



విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠశాల ఆవరణలో, తరగతి గదిలో వివిధ రకాల వాల్ పెయింటింగ్స్ రాపించాం. దీని ద్వారా మేం చెప్పిన అంశాలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటున్నారు. వారికి ఎక్కువ కాలం గుర్తుండే అవకాశం ఉంటుంది. వాల్ పెయింటింగ్స్ రూపంలో ఉండటం వల్ల విద్యార్థులు గ్రూప్‌గా చర్చించుకుంటున్నారు.

– అంబటి రవికుమార్, హెచ్‌ఎం, టీ.కే.బజార్ స్కూల్, ఖమ్మం

సులువుగా అర్థమవుతున్నాయి



మా పాఠశాల ఆవరణలోని గోడలతో పాటు తరగతి గదిలోని గోడలపై కూడా మేం చదువుకునేందుకు, అర్థం చేసుకునేందుకు వీలుగా గోడలపై వాల్‌పెయింటింగ్స్ రాశారు. 1, 2 లు, అ ఆలతో పాటు ఏబీసీడీలు, అనేక రకాలుగా బొమ్మలు, అక్షరాలు రాపించారు. ఖాళీ సమయాల్లో మేం చదువుకునేందుకు సార్లు చెప్పినప్పుడు సులభంగా అర్థం అవుతున్నాయి.

– సూర్య మోక్షజ్ఞ, 4వ తరగతి, బీ.కే.బజార్ స్కూల్, ఖమ్మం

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యారంగసమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు టి.వేణు అన్నారు. న్యూడెమోక్రసీ కార్యాలయంలో శనివారం పీడీఎస్‌యూ డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యలను పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు కనీస వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నాయన్నాయన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి ప్రణాళిక అంటూ ప్రభుత్వం దగ్గర ఏదీ లేదని విమర్శించారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్, గాంధీ, శ్రీకాంత్, వెంకటేష్, అజయ్, రాము, హారిక, రోజా, మీనాక్షి, సింధు, సాయి, కిరణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేణు

నివాళి..



నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: దొంగల కోటయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయ సాధనకు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రం అన్నారు. ఇటీవల మృతి చెందిన కోటయ్య సంతాప సభ శనివారం పార్టీ ఖానాపురం హవేలీ కార్యాలయంలో చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. నాయకులు పిన్నింటి రమ్య, దొంగల తిరుపతిరావు, గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, జట్ల ఆనందరావు, గాలి అంజయ్య, తోట నాగరాజు, సిహెచ్.ప్రసాద్, నరసింహారావు, కుర్రి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాగయ్య మృతి తీరని లోటు..

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు చింతిరాల నాగయ్య మృతి కార్మికోద్యమానికి తీవ్ర నష్టమని పార్టీ జిల్లా నాయకులు అన్నారు. ఈ మేరకు నాగయ్య సంస్మరణ సభ ఖానాపురంలో ములకలపల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శివలింగం, జి.రామయ్య, పీడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్.శివమణి, నాయకులు కే.శ్రీనివాస్, పార్టీ టౌన్ కార్యదర్శి జే.లెనిన్, రాచబంటి రవి, చిలకల నరసింహారావు, లచ్చయ్య, రాంబాబు ఉన్నారు.

రాకాసితండాకు రహదారి కష్టాలు

- బ్రిడ్జి వద్ద బురదతో తిప్పలు

తిరుమలాయపాలెం: మండలంలోని రాకాసితండా ఆకేరు బ్రిడ్జి వద్ద బురద గుంతలతో రాకాసితండా చిలక్కొయలపాడు వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది వరదలతో బ్రిడ్జి రహదారి కొట్టుకుపోగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. తెగిపోయిన రోడ్డు నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. డోర్నకల్ నియోజకవర్గం పరిధిలోని చిలక్కొయలపాడు వరకు రోడ్డు నిర్మాణం పూర్తవడంతో బ్రిడ్జిపై వాహనరాకపోకలు పెరిగాయి. ఈ మేరకు ఇటీవల కురుస్తున్న వర్షాలకు బ్రిడ్జికి ఇరువైపుల బురద ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బురదలో జారి కిందపడిపోతామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



బురదమయంగా మారిన రోడ్డు